MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 20 | బుధవారం 21 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-








# ఏడాదిన్నర తర్వాత
# నా పాదయాత్ర





- కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది
- ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు
- కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపు
- ‘కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి
- ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది
- ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది
- విద్యార్థులు, రైతులు, యువత, అక్కచెల్లెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి:**


వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా - మిగతా2లో

# తిరుమలలో రథ సప్తమిని విజయవంతం చేయండి

- 25న రథసప్తమి తిరుమల లో
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్
- రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తిరుమల**

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిశ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన స్ఫూర్తితో జనవరి 25వ తేదిన జరగనున్న రథ సప్తమిని కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో బుధవారం ఉదయం ఆయన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా మరియు టీటీడీ అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - మిగతా3లో



# ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- అన్నగారి విగ్రహ ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన నీరుకొండ వాసులు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి , అమరావతి**

రాజధాని అమరావతి ప్రాంతం నీరుకొండలో బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రజా భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఎటువంటి నిధులూ మంజూరు చేయలేదని స్పష్టంచేశారు. జగన్ మాదిరిగా ప్రచార యావ కోసం వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదని, కులాల మధ్య చిచ్చుపెట్టేలా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై - మిగతా3లో



# కర్ణాటకపై కాషాయ పార్టీ గురి

- రాంమాధవ్‌కు కీలక బాధ్యతలు
- దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరంలో 28 ఏళ్ల శివసేన ఆధిపత్యానికి ముగింపు పలికిన కమలం పార్టీ
- బెంగళూరులోనూ పాగా వేయాలని ప్లాన్
- మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు కసరత్తు మొదలు
- బీజేపీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌ను గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా నియమించింది

# గూగుల్ రాక ఏపీ అభివృద్ధిలో ముందడుగు



- అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు రియల్ టైంలో మానిటర్
- మూడో రోజు దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ఇష్టాగోష్ఠి
- టైమ్ మీడియా, బ్లూమ్బెర్గ్, బిజినెస్ టుడే, ఎన్డీటీవీ ప్రతినిధులతో సీఎం ఇష్టాగోష్ఠి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి దావోస్**

భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పని చేయడం తనకు అలవాటు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ముందుచూపుతో వ్యవహరించి వినూత్నంగా ఆలోచించి చిత్తశుద్ధితో, కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం అని నమ్ముతానని ఉద్ఘాటించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్‌లో మూడో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు సంభాషించారు. టైమ్ మీడియా ప్రతినిధి - మిగతా3లో

# తిరుమలలో రథ సప్తమిని విజయవంతం చేయండి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా మరియు పోలీసు, టీటీడీ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయడం వల్లే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామన్నారు. తద్వారా భక్తులు సంతృప్తి పడేలా సౌకర్యవంతమైన దర్శనం, మెరుగైన సదుపాయాలు కల్పించామని తెలిపారు.

రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతకు పెద్ద పీట వేయాలని, టీటీడీ భద్రత విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి క్రమశిక్షణతో భక్తులకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని కోరారు. రథ సప్తమి రోజున భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనంగా 5 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ గా నిల్వ ఉంచుకోవాలన్నారు. పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు, టీటీడీ భద్రత సిబ్బంది సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు.

ముందస్తుగా స్వామివారి వాహనాలను తనిఖీ చేసి అవసరమైన ఫిట్ నెస్ సర్టిఫికెట్ ను తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వాటర్ పైపు లైన్లు, మరుగు దొడ్లు, బ్యారికేడ్లు, తదితర ఏర్పాట్లను ముందస్తుగా తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరిణి పరిశీలించి చక్రస్నానం సందర్భంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చక్రస్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్యాలరీల్లోనూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని ఆరోగ్యం విభాగం అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.



భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనం ముందు వాహన ప్రాముఖ్యతను తెలియజేసేలా వ్యాఖ్యాతలను నియమించాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. సూర్యప్రభ వాహనం ముందు టీటీడీ బాల మందిరం విద్యార్థులతో ఆదిత్య హృదయం పఠనం చేయాలని కోరారు.

వాహన సేవల వివరాలుః- తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.- ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం.మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.- సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.- రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు- కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు.- ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు.- తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు.- -ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ శ్రీమతి మౌర్య, సీవీఎస్వోకే.వి. మురళీకృష్ణ, టీటీడీ, జిల్లా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు.

**స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు:**

రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి.

నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రాజధాని నిర్మాణం కోసం రూ.58వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

**అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే:**

పార్ట్-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.

పార్ట్-2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.

**రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారు:**

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.

పార్ట్ 2-5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు. ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

# ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఈరోజు(బుధవారం, జనవరి 21వ తేదీ) ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచెల్లెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటాను.

**ప్రశ్నిస్తే కేసులు పెడతారా?..**

ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్ధాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చింది జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్



నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది.

**కూటమి పాలనలో సంక్షేమం సున్నా..**

నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదు.

**పాదయాత్రపై జగన్ క్లారిటీ**

**ప్రైవేటుకు ప్రభుత్వ జీతాలా?**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చెల్లెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా,

## ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ప్రకటిస్తే, జగన్ గాని, ఆయన పార్టీ నాయకులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 19 నెలల కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ అమలు చేశామని, సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలకు పెన్షన్లు పెంచామన్నారు. విద్యార్థులందరూ చదువుకునేలా తల్లికి వందనం పథకం అమలు చేశామని, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, త్వరలో మరిన్ని క్యాంటీన్లు ప్రారంభించనున్నామని తెలిపారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో తొలగించి, రాజముద్రను ముద్రించి, రైతులకు తమ సొంత భూములపై సర్వహక్కులు కల్పించామన్నారు. విద్యుత్ ఛార్జీలను జగన్ పెంచితే, వాటిని తగ్గించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. గడచిన సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో మరికొన్ని అక్రమాలు వెలుగులోకి...**

జగన్ రెడ్డి తన ప్రచార యావ కోసం వేట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తగలేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కుల ధ్రువీకరణ పత్రాలపైనా, సర్వే రాళ్లపైనా, విద్యార్థులకిచ్చిన స్కూల్ బ్యాగ్ లపైనా తన ఫొటో పెట్టుకున్న ఘనుడు జగన్ అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై వైసీపీ రంగులు వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా జగన్ ఫొటో చేయడంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారన్నారు. తమ భూములపై తమకు హక్కు లేకుండా పోతోందేమోనని ఆవేదనకు గురయ్యారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఎన్నో అక్రమాలు చోటుసుకున్నాయని, అవన్నీ ఒక్కొక్కటికీ బయటపడుతున్నాయని, త్వరలో మరికొందరు గజదొంగల వివరాలు బయటకు రానున్నాయని, వారందరి పైనా చట్టం తన పరిధిలో తాను పనిచేసుకుంటూ పోతుందని తెలిపారు.

ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ అని మంత్రి సవిత కొనియాడారు. రాజకీయాల్లోకి ఆయన రాకతోనే అణగారిన వర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారని, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో గుర్తింపు సాధించారని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అన్న ఎన్టీఆర్ విగ్రహం రాజధాని అమరావతి ప్రాంతం నీరుకొండలో ఏర్పాటు చేయడంపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు వినియోగిస్తున్నారంటూ వైసీపీ ప్రచారం చేయడం దారుణమన్నారు. అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రజా భాగస్వామ్యంతోనే ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రచార యావ కోసం వైసీపీ మాదిరిగా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే ప్రసక్తేలేదన్నారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడమంటే, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు.

## గూగుల్ రాక ఏపీ అభివృద్ధిలో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

టిమ్ హోవాట్, బ్లూమ్బెర్గ్ ప్రతినిధి జీనెత్ రోడ్రిగ్స్, బిజినెస్ టుడే ప్రతినిధి ఆలోక్ నాయర్, ఎన్డీటీవీ నుంచి ఆయుష్ ఐలావాదిలతో ఇష్టాగోష్టిలో సీఎం పాల్గొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు. తమది పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని, ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నామని వివరించారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులివ్వడంతోపాటు, ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు అని గుర్తు చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నమన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తికి అడుగులు వేసి, పరిశ్రమ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయన్న చంద్రబాబు, ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నామన్నారు. ఆ సంస్కరణలే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయని వెల్లడించారు. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మిస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ గురించి చర్చ : ఏపీలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచన అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుంటోందన్నారు. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి లేదని వ్యాఖ్యానించారు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారతదేశ అదనపు బలమని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు సైబర్ సెక్యూరిటీ నగరంగా రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఇజ్రాయెల్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. ఇజ్రాయెల్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ పిషర్‌తో సీఎం సమావేశమయ్యారు. విశాఖ- చెన్నై కారిడార్లో యూఏవీ డ్రోన్ల తయారీ, తీరప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ, వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారాన్ని అందించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ

**కడప:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు.

# అనంత రూపురేఖలు మారుస్తా అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యం







- జిల్లా జీడీపీ పెంచేందుకు చర్యలు తీసుకుంటాం..
- : నూతన జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్..
- : కలెక్టరేట్ లో అనంతపురం జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.విష్ణు చరణ్

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 21 :** అనంతపురం జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రజలకు నిత్యమందుబాటులో ఉంటూ జిల్లా రూపురేఖలు మారుస్తామని అనంతపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు- అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా కూడా బాధ్యతలను స్వీకరించారు. బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నుంచి నూతన సంయుక్త కలెక్టర్ గా, ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మీడియాతో నూతన జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ అని, తాజాగా జరిగిన బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా నియమించడం జరిగిందన్నారు. దీనికంటే ముందు తాను చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, తరువాత వెస్ట్ గోదావరి జిల్లాలో నర్సాపురం సబ్ డివిజన్కి సబ్ కలెక్టర్గా, ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారిగా పని చేశానన్నారు. అనంతరం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్గా పని చేశానని, తదనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ సెక్రటరీ కూడా పని చేశానని తెలిపారు. ఈరోజు అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్నానన్నారు.

ప్రతి మూడు నెలలకి ఒకసారి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెడుతున్నారని, ప్రతి జిల్లా అభివృద్ధికి కావలసిన అంశాలపై, ఉన్నాయనీ, పురోగతిపై వివరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీడిపి పెంచడం అన్నది ప్రతి జిల్లాకి సీయం గారు చాలా ప్రత్యేకంగా తీసుకున్న ఒక అంశం అన్నారు. ఏ విధంగా అయితే మన జిల్లాకి జీడిపి పెంచగలమో దాని ప్రకారం అన్ని సెక్టర్స్ లో కూడా.. ప్రైమరీ, సెకండరీ, అన్ని సెక్టర్స్ లో కూడా ఏ విధంగా అయితే మనం పెంచగలమో అవన్నీ కూడా ప్రయత్నిస్తామన్నారు. రెవెన్యూ సమస్యలు అన్నవి ఎప్పుడూ వస్తూనే ఉంటాయని, ఏదైతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో అవన్నీ కూడా త్వరితగతిన పిజిఆర్ఎస్ లో వచ్చిన గ్రీవెన్స్ కానీ, రెగ్యులర్గా వస్తున్న గ్రీవెన్స్ కానీ ఏవైనా సరే నిబంధనల ప్రకారం అన్ని కూడా పరిష్కారం చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పిజిఆర్ఎస్ లో, రాష్ట్ర స్థాయిలో ఒక 70 నుంచి 80 శాతం గ్రీవెన్స్ అన్నీ కూడా రెవెన్యూ పైన వస్తున్నాయని చెప్పడం జరిగిందని, మన జిల్లాలో పరిస్థితి ఏంటనేది ఒకసారి సమీక్ష చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారం చేయగలమో అప్పుడే చాలా వరకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రీవెన్స్ని కూడా చాలా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ డ్యూటీ చార్ట్ ఉంటుంది, ప్రతి ఒక్కరు చేయవలసిన పనులు ఉంటాయని, ఎవరి పనులు వాళ్ళు సక్రమంగా చేస్తూ ఉంటే సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరిని మోటివేట్ చేస్తూ, స్ఫూర్తిని ఇస్తూ వాళ్ళకి ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేస్తామన్నారు.లిఅంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న నూతన సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారికి డిఆర్ఓ ఎ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యోగేశ్వరి దేవి, రియాజుద్దీన్, వసంతలత, ఎండోమెంట్ ఏసీ మల్లికార్జున ప్రసాద్, తదితరులు పూలమొక్కలు అందించి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

- ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ కేశవ నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఎస్డీసి ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, నాగరాజు, ల్యాండ్ రిఫామ్స్ స్పెషల్ తహసీల్దార్ వేణుగోపాల్, కలెక్టరేట్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం.

- భూ కబ్జాదారులపై సీఎం చంద్రబాబుకు పిర్యాదు.
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**అంకుశం న్యూస్ కర్నూల్ జనవరి 21:** ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరులోని బైరెడ్డి నివాసం లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ ..2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229A, 229V లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ. 450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు.



బాధిత వికలాంగులతో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు.

అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని. ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని. వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నందికొట్కూరు నియోజకర్గమే కాకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇలా వికలాంగులకు ఒకకాలనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నితాను కోరుతున్నానన్నారు.

దేశంలోనే ఎక్కడలేని విధంగా వికలాంగులకు ఇంటి స్థలాలను కేటాయించడం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నందికొట్కూరు నియోజకవర్గంలోనే జరగడం విశేషం అన్నారు. వీరికి ఇలా సాయం చేయడమే మేము చేసిన తప్పా అని కబ్జా చేస్తున్న వారిని అడుగుతున్నానని బైరెడ్డి నిలధీశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

- కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం జనవరి 21 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రజా సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నిత్యం ప్రజలకు అందుబాటు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తాను ఎంతగానో కృషి చేస్తున్నానని శాసనసభ్యులు సురేంద్రబాబు అన్నారు .ప్రతి నిత్యం ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పరితపించే వ్యక్తి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు..ఉదయం నుంచి తనను కలిసేందుకు వచ్చే ప్రతి వ్యక్తిని కూర్చోపెట్టుకుని వారి నుంచి అర్జీలు తీసుకుని ఎన్ని రోజుల నుంచి ఉంది ఎందుకు సమస్య పరిష్కారం కాకుండా ఉన్నాయని వెను వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి సమస్య ఎందుకు పరిష్కరించలేదు, ఇప్పుడు ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో చెప్పండి అంటూ అధికారులను ఆరా తీశారు..అలాగే కంబదూరు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఒక పెద్దావిడ తనకు నడవటం కావడం లేదని, ఇల్లు కూడా లేదని అడగ్గా వెంటనే కంబదూరు మండల నాయకులను పిలిచి వెంటనే ఇంటికి, ఇంటి పట్టా ఇప్పించాలని, 25 రోజుల్లో ట్రై సైకిల్ తానే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.. పాలవాయి గ్రామంలో పంచాయతి కార్యదర్శి కనీస అవసరాలు అయిన తాగునీరు, పారిశుధ్యం గురించి ఎన్ని సార్లు అడిగినా స్పందించడం లేదని గ్రామస్థులు ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకురాగా వెంటనే ఎంపీడీఓకు ఫోన్ చేసి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావాలని లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ కార్యదర్శిపై చర్యలకు సిపార్సు చేస్తామని తెలిపారు..గ్రామంలో నీటి కొరత కూడా ఉందని రెండు రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు..రెవెన్యూ సమస్యలపై వచ్చిన వారివి పరిష్కారం కోసం వెంటనే సంబంధిత రెవెన్యూ, ఆర్డీఓలతో మాట్లాడి వెంటనే పరిష్కారించాలని తెలిపారు. పింఛన్లు వచ్చే మార్చి తరువాత వస్తాయనిఅప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు..





## లోకేష్ జన్మదిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**పోరుమామిళ్ల, జనవరి 21(అంకుశం పత్రిక):** 23వ తేదీ శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు బద్వేల్ నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వున్న స్థలంలో భారీ టెంట్లు వేస్తున్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్ ఫోర్ట్ డైరెక్టర్ రంతు, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సీతావెంకట సుబ్బయ్య, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకుడు రామ సుబ్బారావు, ఇమామ్ హుస్సేన్, ఎంపిటిసి కలవకూరి రమణ, విజయకుమార్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మాజీ ఎంఎల్ఏ విజయమ్మ, బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకల సంబరాల్లో పాల్గొంటారు. నియోజక వర్గంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరడం జరిగింది.



## గోదావరి ఈష్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ మండలాల పరిధిలో మేజర్ డ్రెయన్లను పరిశీలించిన అధికారులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 21:** గోదావరి ఈష్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్, ఐజ చైర్మన్లు, నీటిసంఘ అధ్యక్షులు, ఇరిగేషన్ అధికారులతో కలసి ముమ్మిడివరం నియోజవర్గం, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు వంతెన వద్ద టేకి మేజర్ డ్రెయన్ ను, రామచంద్రపురం నియోజవర్గం, కాజులూరు మండలం , గొప్పిరేవు గ్రామం వద్ద టేకిమేజర్ డ్రెయిన్ను కాకినాడ రూరల్, కరప మండలం , చిన్న కొత్తూరు గ్రామం వద్ద తుల్యభాగ మేజర్ డ్రెయిన్ ను కాకినాడ రూరల్ , కరప మండలం కాంద్రేగుల ఎడమ ఆర్మ్ వధ కరప మీడియం డ్రెయిన్లను పరిశీలించారు.






## వై.సీతానగరం లో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణంనకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 21:** మండపేట మండలం, వై.సీతానగరం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజియస్ నిధులు,పంచాయితీ నిధులు రూ.23.42 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం నకు మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఎంపిపి ఉండమట్ల వాసు, గ్రామశాఖ అధ్యక్షులు అయినంపూడి నాగరాజు, మాజీ ఎంపీటీసీ పెనుమత్స వెంకటవర్మ రాజు (రమేష్ రాజు), జనసేన నాయకులు మేడిద భూషణం, మాజీ సర్పంచ్ లు ముదునూరి రంగరాజు, రవ్వా శామ్యూల్ రాజు, ఆచంట రమేష్, మోటూరి మణికంఠ, సొసైటీ మెంబర్ ఇందుకూరి శ్రీనివాసరాజు, నంబూరి రామరాజు, సామిరెడ్డి గోవిందరాజు, నరాల గోవిందు, కోటిపల్లి చక్రవర్తి, ఇందుకూరి వాసు, 1వ వార్డు మెంబర్ సాగిరాజు సురేంద్ర వర్మ, బొక్కా రామకృష్ణ మాచవరపు తలుపులు, తడాల ప్రసాద్, ఆకుల దుర్గా ప్రసాద్, పర్వతిన వీర్రాజు, గొడవర్తి ఎర్రబ్బు, తదితరులు పాల్గొన్నారు.



ఇంచార్జ్ కలెక్టర్ విష్ణుకు

## సమాచార శాఖ అధికారుల స్వాగతం

**అంకుశం న్యూస్ అనంతపురం: జనవరి 21:** అనంతపురం ఇంచార్జ్ కలెక్టర్ గా, జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన విష్ణు చరణ్ కు డీ.పీ.ఆర్.ఓ బాలకొండయ్య, పీ.ఆర్. ఓ సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. లి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్గా వడ్డే వెంకట్

**రాప్తాడు, అంకుశం న్యూస్ జనవరి 21:** అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మనుగా ముదిగుబ్బ మండలానికి చెందిన వడ్డే వెంకట్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యోగులు, లైబ్రేరియన్లు, శ్రేయోభిలాషులు, టీడీపీ అభిమానుల జనసందోహం మధ్యన బాధ్యతలు స్వీకరించారు. గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ మాట్లాడుతూ గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్ది, నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే నా ప్రథమ ప్రాధాన్యత అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి రావడానికి సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 21:** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ధర్మవరం నియోజకవర్గం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నిరంతరం ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయ నాయకత్వం, అలాగే ప్రజాసేవను ప్రతిబింబించేలా ఈ 2026 క్యాలెండర్ను రూపొందించడం జరిగిందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని వారి స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రతి గడపకు చేరవేసే బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బీజేపీ నాయకులు కొండయ్య, రామ్మోహన్, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, గంగాధర్, చింతల మొరుసు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోం

- పోతుకుంటలో చర్చి పై దాడిని తీవ్రంగా ఖండించిన పరిటాల శ్రీరామ్
- చర్చిని పరిశీలించి.. దెబ్బతిన్న వస్తువులకు ఆర్థిక సాయం చేసిన శ్రీరామ్






**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 21:** శాంతియుతంగా ఉన్న ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని పోతుకుంటలో ఉన్న చర్చిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. చర్చిపై దాడి సంఘటనను తెలుసుకుని బుధవారం ఆయన అక్కడికి వెళ్లారు. చర్చిని పరిశీలించి.. ఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. అధైర్యపడవద్దని.. ఈ దాడి చేసిన వారిని కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారన్నారు. చర్చిలో దెబ్బతిన్న వస్తువుల కొనుగోలుకు శ్రీరామ్ రూ.30వేల ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్ లో కూడా ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం చూస్తుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత 15ఏళ్లుగా ఇక్కడ చర్చి ఉందని.. చుట్టుప్రక్కల ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తుంటారన్నారు. ఎవరికీ ఇబ్బంది కల్గించని వాతావరణం ఉండేదన్నారు. కానీ కొందరు ఆకతాయిలు చర్చిపై దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం వంటివి హేయమైన చర్యలంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చిల్లరి పనుల వలన ఇక్కడ ప్రజల మధ్య వైషమ్యాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఒకరికొకరు స్నేహపూర్వక వాతావరణంలో ఉన్నవారు పెడార్థాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ సంఘటనలో బాధ్యులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని పోలీసులను కోరామన్నారు. డీఎస్పీ సహా మొత్తం సిబ్బంది దీనిపై విచారణ చేస్తున్నారన్నారు. ధర్మవరంలో ఇలాంటి చర్యలను సహించేది లేదని.. ప్రభుత్వం ఎవర్నీ ఉపేక్షించదని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు..ఖ

# వైభవంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతోత్సవాలు.



**అంకుశం న్యూస్ రాయదుర్గం జనవరి 21:** రాయదుర్గ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో జయంతోత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము నుంచే స్వామివారి మూలవిరాటకు కుంకుమార్చన, పంచామృతాభిషేకాలు నిర్వహించి, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు భారీ సంఖ్యలో పాల్గొని ఆచార ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామ స్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీల కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీరు ఇచ్చిన సలహా సూచనలు మరువలేనిది


- మీరు స్థానికంగా ఇచ్చిన తోడ్పాటుతో మా సంస్థ 4 సెక్టార్లలో ప్రపంచ రికార్డు సాధించిందని ఎంతో గర్వపడుతున్నాం.
- పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు





**అంకుశం ప్రతిని పుట్టపర్తి జనవరి 21:** విజయవాడ టు బెంగళూరు జాతీయ రహదారి కారిడార్ నిర్మాణంలో 4 సెక్టార్లలో ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించడానికి సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఇచ్చిన సలహాలు సూచనలు ప్రోత్సాహంతో పాటు స్థానికంగా ఇచ్చిన తోడ్పాటు మా సంస్థ ఎన్నటికి మరువలేనిదని ప్రపంచ గిన్నిస్ రికార్డు సాగించిన రోడ్డు నిర్మాణ సంస్థ అయిన రాజ్ పత్ ఇన్ ప్రాకాన్ గుత్తేదారు సంస్థ సిఎండి జగదీష్ కదర్ వెల్లడించారు. బెంగళూరు టు విజయవాడ ఎకనామిక్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో 4 సెక్టార్లలో ప్రపంచ రికార్డు సాధించేందుకు అన్ని సహాయ సహకారాలు అందించిన ఏపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేకంగా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన ప్రత్యేకంగా లేఖ ద్వారా అభినందనలు తెలియజేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి ఆశీస్సులతో ఎంతో పవిత్రమైన పుట్టపర్తి ప్రాంతంలో స్థానికంగా ఎలాంటి ఆటంకాలు అడ్డంకులు లేకుండా మేము ఈ 4 సెక్టార్లలో ప్రపంచ రికార్డు సాధించడానికి మా సంస్థ కు ,మా సిబ్బందికి తగిన తోడ్పాటు ఇచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నాము.ఏపీలోనీ సత్యసాయి జిల్లాలో ఇది సాధించినందుకు దీంతో ఎంతో గర్వపడుతున్నామనీ అందుకు ముఖ్య కారణం ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ఇచ్చిన సహకారానీకి మా సంస్థ ద్వారా మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాను. భారత దేశ అభివృద్ధి పురోగతి ప్రయాణంలో పుట్టపర్తి నియోజర్గ యువ ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి లాంటి సహాయ సహకారాలు మరువలేనివ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సహాయ సహకారాలు అందించగలిగితే ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధితో పాటు మరింత ప్రగతి సాధించేలా మాలాంటి సంస్థలు మరెన్నో రికార్డులు అధిగమించడానికి ఎంతో దూర దృష్టి విజన్ ఉన్న నేత చంద్రబాబునాయు ఏపీకి ముఖ్యమంత్రి గా ఉండడం సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తి ప్రాంతంలో అభివృద్ధిని ఆకాంక్షించే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారం మరువలేనిదని తెలియజేస్తూ రాజ్ పత్ ఇన్ ప్రాకాన్ గుత్తేదారు సంస్థ సిఎండీ జగదీష్ కదర్ స్వయంగా ఈ మేరకు లేఖ ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేరా భారత్ మహాన్ సేవా పురస్కారంకు ఎన్నికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు



**అంకుశం న్యూస్ కడప జనవరి 21:** కడప జిల్లా కలసపాడు మండలంకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు మేరా భారత్ మహాన్ సేవా పురస్కారం 2026 కు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్నకేశవులు ఎన్నిక చేసినట్లు బి యస్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు స్వచ్ఛందంగా గత 30 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అత్యంత గౌరవ పురస్కారం జనవరి 26 గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముందు రోజు ప్రెస్ క్లబ్ మార్కాపురం జిల్లా నందు పురస్కారం అందుకోవాల్సి ఉంటుందన్నారు గౌరవ పురస్కారం అందిస్తున్న గొట్టిముక్కల చెన్నకేశవులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు స్వచ్ఛందంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించటం అలాగే మిగులు భోజనాలు పేద ప్రజలకు అందించటం నిర్భాగ్య స్థితిలో ఉన్న అవ్వతాతలను ఆశ్రమాలలో చేర్పించి వారి యొక్క జీవితం ధన్య జీవితాలుగా ఉండేటట్టు ఏర్పాటు చేయడం దాతల సహకారంతో తల్లిదండ్రులులేని నిరుపేదలకు విద్యాసామాగ్రి చదువుకునే వారికి అందించటం రంగస్వామి దర్శన భాగ్యానికి వచ్చే భక్తులకు శనివారం భోజనాన్ని ఏర్పాటు చేయడం అలాగే సోమవారం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం గిద్దలూరు నందు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఇంత గొప్పగా భారతదేశం పేరు మీద పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు

# కూటమి నేతల జోబులు నింపేందుకే సంక్షేమ పథకాలు..






**అంకుశం న్యూస్ నంద్యాల్ జనవరి 21:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదని, అది కూటమి నేతల జోబులు నింపేందుకే అని....మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం ను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సూరజ్ గ్రాండ్ ఫంక్షన్ హల్ లో నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి , భూమా కిషోర్ రెడ్డి హాజరయ్యారు , వీరితో పాటు నియోజకవర్గ వైసిపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. .వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేయాలని, అలాగే కూటమి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చి కూటమి నేతల అరాచకాలను ఎదుర్కోవాలని , ప్రతి కార్యకర్తకు పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, తాము అన్నివేళలా అండగా ఉంటామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు. సమావేశంలో కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో వైసిపి నేతలు.... ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేశారని , కానీ ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో నేతలు అరాచక పాలన చేస్తున్నారన్నారని విమర్శించారు. సమావేశంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, , వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కుసుమ్ కింద పది రోజుల్లోగా అన్ని ప్రాంతాల్లో పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం..

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్



**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 21 :** తిరుపతిలోని ఏపీఎస్పీడిసిఎల్ కార్యాలయం నుంచి పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులపై వైఎస్సార్ కడప, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య,



కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు.లిఅనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏపీఎస్పీడీసీఎల్, నెడ్ కాప్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కుసుమ్ కింద జిల్లాలో 20 ప్రాంతాల్లో 111 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం చేపట్టిన అన్ని ప్రాజెక్టులను పది రోజుల్లో మొదలుపెట్టేలా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే జరుగుతున్న పనులు వేగవంతంగా చేపడతామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ ఈఈలు జేవి.రమేష్, పద్మనాభ పిళ్లై, రాజశేఖర్, కన్స్ట్రక్షన్స్ ఈఈ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి మీ ప్రాణాలను కాపాడుకోండి

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్.






**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 21:** హెల్మెట్ ధరిస్తూ మీ ప్రాణాలను కాపాడుకోవాలని, మీ తలకి రక్షణ అంటే మీ కుటుంబానికి భద్రత అని, మీ జీవితం విలువైనదని, చిన్నపిల్లలకు బైకులు ఇవ్వరాదని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధర్మవరం పట్టణంలో హెల్మెట్ వాడకం పై జిల్లా పోలీస్ శాఖ జిల్లా రవాణా అధికారులతో కలిసి పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర బైకు ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది ,రవాణా శాఖ అధికారులతో కలిసి హెల్మెట్ ధరించి బైకు ర్యాలీ చేపట్టారు.ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలతో సమావేశమైన జిల్లా ఎస్పీ రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ,2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 555 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా, అందులో 190 ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని తెలిపారు. ఈ 190 ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 120, మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు.హెల్మెట్ లేకపోవడమే అనేక ప్రాణ నష్టాలకు కారణం అని చాలా వరకు రోడ్డు ప్రమాదాల్లో మృతికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో హెల్మెట్‌ను తప్పనిసరి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ముందుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వారు స్పష్టం చేశారు. వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.వేగం కంటే క్షేమమే ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు ఆలోచించాలని, జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారూ.ఈ ర్యాలీ కార్యక్రమంలో, జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్, ఆర్టీవో రాణి ,సి ఐ లు రెడ్డప్ప, సునీత, శ్రీధర్, శివరాముడు ,ధర్మవరం సబ్ డివిజన్లోని ఎస్ఐలు, రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోవిందరాజస్వామి ఆలయానికి రూ.18 లక్షలు విలువ చేసే వంట పాత్రలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి జనవరి 21:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి తిరుపతికి చెందిన శ్రీ మురళీ అనే భక్తుడు రూ.18 లక్షలు విలువ చేసే వంట పాత్రలను విరాళంగా అందించారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు అందించే ప్రసాదాల తయారీకి ఉపయోగించే వంట పాత్రలైన సోలా, అర సోలా, పోటు వంట సామాన్లను బుధవారం ఉదయం టిటిడి ఎఫ్ ఏ అండ్ సీఏవో ఓ బాలాజీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఏ అండ్ సీఏవో ఓ బాలాజీ దాత మురళీని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవ ఏ బీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీమతి పద్మ ప్రియ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన ఎస్సై కిషోర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 21:** ద్వారపూడి వంతెన దగ్గర బుధవారం రాత్రి సుమారు అర కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న మండపేట రూరల్ ఎస్సై వి.కిషోర్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.